త్తయ్‌రా? నువ్ గూడా నానెక్క అవుతవ్ చూస్తుండు" అన్నాడు.

యాదయ్య ఆనందానికి అవధులు లేదు. "నేను గూడా మేడమీాద టికెట్లు కొనుక్కుని పక్కనే ఆడమనిషిని పెట్టుకొని చిన్మాకి పోతానా!" అని పదేపదే అనుకున్నాడు.

ఆ రోజల్లా చంద్రం స్థానంలో తానున్నట్లు కలలు గన్నాడు యాదయ్య. ఒక యేడాది గడిచేసరికి చంద్రం కూలిపని చెయ్యటం మానివేసేడు. సేఠ్‌జీకి అసిస్టెంట్‌గా చేరేడు. ఇప్పుడు రేవు దగ్గరికికూడా టెర్లిన్ బట్టలతోనే వస్తున్నాడు.

యాదయ్య కంత వింతగా ఉంది. కూలిపని చేసే వాళ్ళకి యింతేసి పైసలు ఎలా వస్తున్నయ్? ఈ సేఠ్‌జీలంతా వారం వారం విదేశాలనుంచి తెప్పించుకుంటున్న సరుకేమిటి? అధికారులతో వాళ్లు పడే లాలూచీలలోని ఆంతర్యమేమిటి? చంద్రం ఒక్కసారిగా అంత ఉన్నతస్థానానికి ఎలా వెళ్ళగలిగేడు? ఇలా రకరకాల ఆలోచనలు అతనిని వేధింప సాగినయ్.

క్రమంగా అతనికి విషయాలు బోధపడసాగినయ్. ఆ సేఠ్‌జీలంతా విదేశాలనుంచి వాచీలను, ట్రాన్సిస్టర్లను, బట్టలను అక్రమ మార్గాలలో తెప్పించుకుని మార్కెట్టులో అమ్ముకుని కోట్లు గడిస్తున్నారు. వాళ్ళకింద పనిచేసే వ్యక్తులు కూడా తమతమ అంతస్థులనుండి నెలకి వేలు, వందలు

లోను దాస్తే లాభమేముంది? డబ్బు సంపాదించేది దానిని ఖర్చుపెట్టి మనం ఆనందాన్ని కొనుక్కోవటానికి ఇతరులకు ఆనందాన్ని కలగజేయటానికి మాత్రమే—డబ్బును నువ్వు దాచినకొద్దీ అది నీలోని శాంతిని తినేస్తుంది" అంటూ స్నేహితులకు హితబోధ చేసేవాడు, ఒకప్పుడు వాల్‌పోస్టర్లలో చూసి ఆనందించిన సినీ తారలందరూ తన కడగంటి చూపు కోసం తహతహలాడిపోవటం చూసి నవ్వుకునేవాడు రావు.

"నాలో అందం లేదు. ఆకర్షణ లేదు, కాని డబ్బు ఉంది అందుకే వాళ్ళు నాచుట్టూ తిరుగుతున్నారు" అనుకునేవాడు.

ఒకప్పుడు సినిమా చూట్టానికి టిక్కెట్టు కొనలేకపోయిన రావు కిప్పుడు ఇండియాలోని ప్రతి పెద్దనగరంలోనూ రెండేసి సినిమాహాళ్లున్నాయ్. ఆ సినిమాలు తీసే ప్రొడ్యూసర్లకి తను కల్పతరువు. సినిమాలలో నటించే తారలకి అతని 'రికమెండేషన్' ఎంతో బలాన్నిస్తుంది.

ఐనా ఏ స్మగ్లరు దగ్గర డబ్బును తీసుకొని ఆ సినిమా తీసేరో ఆ స్మగ్లర్లనే దేశద్రోహులుగా చిత్రిస్తూ సినిమాలు తీసి, లక్షలు సంపాదించి తమ దేశభక్తిని చాటుకుంటున్నారు సినీ నిర్మాతలు.

రాత్రిళ్ళు తన కాళ్ళమీదపడి పార్టీకి విరాళాలు సేకరించి అందులో మూడొంతులు సొంత ఖర్చులకు వాడుకునే రాజకీయనాయకులు తెల్లారేక "దేశంలో పెచ్చు పెరుగుతున్న అవినీతిని, దొంగరవాణా వ్యాపారాన్ని ఖండిస్తూ

